# వాడవాడలా కార్మిక దినోత్సవం

ప్రపంచ కార్మిక దినోత్సవం( మే డే) ను మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ అనుబంధ, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల సందర్భంగా ఆయా సంఘాల జెండాను ఆవిష్కరించారు. పలు చోట్ల భారీ ర్యాలీలు నిర్వహించారు.

- సాక్షి, నెట్‌వర్క్



పెద్దవూర : మేడే సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు



కొండమల్లేపల్లి : ఐఎన్‌టీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు



కొండమల్లేపల్లి : జెండాను ఆవిష్కరిస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి, పెయింటర్స్ యూనియన్ నాయకులు



మాడుగులపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీఐటీయూ, సీపీఎం నాయకులు



మిర్యాలగూడ : ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేస్తున్న చిరుమర్రి కృష్ణయ్య, తదితర నాయకులు



పెద్దఅడిశర్లపల్లి : జెండావిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, తదితరులు



మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో..



నాగార్జున సాగర్ : బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు



దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..



చింతపల్లి : సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న పోలే వెంకటయ్య



హాలియా : మాట్లాడుతున్న చిన్నపాక లక్ష్మీనారాయణ



అనుముల మండలం యాచారంలో..




డిండి: ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



మిర్యాలగూడ : దామరచర్లలో..

## క్లుప్తంగా

### ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి



ధాన్యం తేమ శాతం పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి : రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఈ సెంటర్లలలో ఏమైనా ఇబ్బందులు పడుతున్నారాన అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలునాయక్ తదితరులున్నారు.

### నాగయ్యకు శ్రమశక్తి పురస్కారం



శ్రమశక్తి పురస్కారం అందుకుంటున్న నాగయ్య

మాడుగులపల్లి : మేడే సందర్భంగా మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ నాయకుడు నూకపంగ నాగయ్యకు తెలంగాణ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు అందించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తను ఈ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఉత్తేజంతో కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తానని నాగయ్య తెలిపారు.

### 18న డీలర్ల ఎంపికకు రాత పరీక్ష

మిర్యాలగూడ : మిర్యాలగూడ డివిజన్‌లో ప్రభుత్వ చౌక ధరల దుకాణ డీలర్ల ఎంపికకు రాత పరీక్ష ఈనెల 18న కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష ఉంటుందని, అభ్యర్థులందరూ ఉదయం 10.30గంటలలోపు పరీక్ష హాల్ వద్దకు చేరుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థికి ఈనెల 5నుంచి 15 వ తేదీ వరకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో హాల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్‌తోపాటు గుర్తింపు కార్డు తీసుకోని రావాలని తెలిపారు.

### జేడీఏ శేఖర్‌రెడ్డికి సన్మానం



జేడీఏ శేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఏపీఎం చంద్రశేఖర్, సెర్ప్ ఉద్యోగులు

మాడుగులపల్లి : డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా సెర్ప్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, మాడుగులపల్లి ఏపీఎం భాషపాక చంద్రశేఖర్ శేఖర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వి.యాదయ్య, జి.నరహరి, బి.శ్రీనివాస్, జీడికల్లు శ్రీదేవి, జానకి, శ్రీనివాస్, మంజుల పాల్గొన్నారు.

### శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

హాలియా : జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మే 1 నుంచి 31 వరకు నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను క్రీడాకారులు వినియోగించుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీడీ వెంకటరామిరెడ్డి, కోచ్ ఎల్లయ్య, నాయకులు గౌనీ రాజా రమేష్ యాదవ్, సోమశేఖర్, రాంబాబు, షేక్ ఖలీల్, షహీద్, పరమేష్, చంద్రశేఖర్, రాము, నరేష్ పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

- విధులకు డుమ్మా కొట్టిన 18మంది వైద్యులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్



ఏరియా ఆస్పత్రిలో వైద్యుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ అర్బన్ : స్థానిక ఏరియా ఆస్పత్రిని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ గురువారం తనిఖీ చేశారు. సాక్షి దినపత్రికలో గురువారం 'ఏరియా ఆస్పతిలో రోగుల వెతలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో హాజరు పట్టికను పరిశీలించగా ఆస్పత్రిలో మొత్తం 37మంది వైద్యులకు గాను వారిలో ఏకంగా 18మంది వైద్యులు తమ విధులకు డుమ్మా కొట్టారు. దీంతో సబ్ కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ చేసే సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ సైతం అందుబాటులో లేకపోడంతో అందుబాటులో ఉన్న వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఫోన్‌లో ఏరియా ఆస్పత్రిలో పరిస్థితులను, వైద్యుల గైర్హాజరు గురించి వివరించారు. అనంతరం ఆస్పత్రిలోని పలు వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యుల గైర్హాజరుపై కలెక్టర్‌కు పూర్తి సమాచారం అందిస్తామని ముఖ్యంగా డాక్టర్ స్పందన, భానుప్రసాద్, నీరజ, ప్రజ్ఞారెడ్డి, ప్రసూన, రోహిత్, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్ అనే ఎనిమిది మంది వైద్యులు తమ విధులు సక్రమంగా నిర్వహించడంలేదని గుర్తించామని వారిపై సమగ్ర సమాచారం కలెక్టర్‌కు అందజేస్తామని, వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. ఏరియా ఆస్పత్రిలో వైద్యుల పనితీరుపై ఏ విధంగా సమస్యలను పరిశీలిచాలో జిల్లా అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. ఆయన వెంట డీఏఓ శ్రీనివాస్ శర్మ, ఆర్ఐ సత్యనారాయణ తదితరులున్నారు.

## 'పది'లో 95.2శాతం ఉత్తీర్ణత

గుర్రంపోడు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 95.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ తేనపల్లి, జెడ్పీహెచ్ఎస్ చేపూరు, కేజీబీవీ పాఠశాలలు వందశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మండలంలో పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 272 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 259 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ పోచంపల్లిలో 12 మందికిగాను 11 మంది, జడ్పీహెచ్ఎస్ పిట్టలగూడెంలో 20 మందికిగాను 18 మంది, జెడ్పీహెచ్ఎస్ కొప్పోలులో 50 మందికిగాను 47 మంది, జెడ్పీహెచ్ఎస్ నడికూడలో 12మందికిగాను 10మంది, జెడ్పీహెచ్ఎస్ చేపూరులో 8మందికిగాను 8 మంది, జెడ్పీహెచ్ఎస్ గుర్రంపోడులో 34 మందికిగాను 33మంది, జడ్పీహెచ్ఎస్ తేనపల్లిలో 11 మందికిగాను 11 మంది, జెడ్పీహెచ్ఎస్ పాల్వాయిలో 26 మందికిగాను 24మంది, కేజీబీవీలో 21 మందికిగాను 21 మంది, మోడల్ స్కూల్‌లో 78 మందికిగాను 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పాల్వాయి జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థిని ఎం. అక్షయ 532 మార్కులతో టాపర్‌గా నిలిచింది. అక్షయను పాఠశాల హెచ్ఎం ఎం. విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ మణిపాల్‌రెడ్డి, టీచర్లు అభినందించారు.

## ధాన్యం దిగుమతుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



అవంతీపురం మార్కెట్‌యార్డులో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ : ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండల పరిధిలోని అవంతీపురం మార్కెట్‌యార్డులో నిర్వహిస్తున్న ఐకేపీ కేంద్రాలతోపాటు సూర్య తేజ తదితర రైస్ మిల్లులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతోపాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, సివిల్‌సప్లయ్ అధికారులు, మార్కెట్ సూపర్‌వైజర్ అరుణ్, సీఈఓలు లచ్చయ్య, యాదగిరిలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




పెద్దవూరలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పటానికి పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించటమే నిదర్శనమని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల టాపర్‌గా నిలవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చుతూ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోనే పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక మండలం పెద్దవూర అని అన్నారు. మండలంలో 696 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 696 మంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే పెద్దవూర మండలం ఆదర్శంగా నిలిచిందన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మొత్తం 114 మంది విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వీరిలో 500కు పైగా మార్కులు ముగ్గురు ,400కు పైగా మార్కులు 66 మంది సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన అక్షిత్ 536 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా, శ్రీరాం 523 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి శంకర్, సీఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.

## మిర్యాలగూడ తహసీల్దార్‌గా సంతోష్‌కిరణ్

మిర్యాలగూడ : మిర్యాలగూడ తహసీల్దార్‌గా సంతోష్‌కిరణ్‌ను నియమిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన హరిబాబు ఇటీవల నల్లగొండకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న సంతోశ్‌కుమార్‌ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే



అమ్మవారిని దర్శించుకుంటున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొర్ర తండాలో హింగ్లా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అ నంతరం ఆల య కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, వేమన్ రెడ్డి, రేఖశ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

## జగతి ఉన్నంత వరకు ఎర్రజెండా ఉంటుంది

- ప్రజా గాయకుడు గోరటి వెంకన్న



రాజీవ్‌చౌక్ వద్ద మాట్లాడుతున్న ప్రజా గాయకుడు గోరటి వెంకన్న

మిర్యాలగూడ : జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని ప్రజా గాయకుడు గోరటి వెంకన్న అన్నారు. మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సదర్భంగా రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నోటుకు, బిర్యాని ప్యాకెట్‌కు అమ్ముడుపోని వారే నిజమైన కమ్యూనిస్టులన్నారు. ఎర్రజెండా అంటేనే పేదల పార్టీ అని, నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందన్నారు. అదేవిధంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 80శాతం మంది ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నారని, పేదల కష్టాలను తీర్చాల్సిన పాలకులు పేదలను మరింతగా పేదరికంలోకి నెట్టివేస్తున్నారన్నారు. దేశానికి అవసరమైంది యుద్ధం కాదని, దేశ ప్రజలకు శాంతి అవసరమన్నారు. లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, పాండు, జగదీశ్చంద్ర, సత్యనారాయణరావు, పద్మ, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, పరుశురాములు, మంగారెడ్డి, వరలక్ష్మీ, అయూబ్, సీతారాములు, అంజాద్, మల్లయ్య, శ్రీను, వేణు, రామచంద్రు, శ్రీని వాస్‌రెడ్డి, సైదులు, అరుణ, గోవర్దన్, మాధవరావు,కార్మికులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

దేవరకొండ: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లపై చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లను తనిఖీ చేసి వైద్యుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రుల్లో వైద్యుల కన్సల్టెన్సీ ఫీజుల వివరాలు రోగులకు కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ల్యాబ్‌ల్లో అందుకు సం బంధించిన టెక్నీషియన్స్ డిస్‌ప్లే చేయాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓలు కళ్యాణచక్రవర్తి, రవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుంధతి, డెమో నర్సయ్య, సీహెచ్ఓ హరిలాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రమణారెడ్డి

డిండి : మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సంబందితాధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు. అంతకు ముందు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరణికి సంబంధించి పెండింగ్‌లోనున్న రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, సీఈఓ బాల్‌రెడ్డి తదితరులున్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి సహకరించాలి

మిర్యాలగూడ టౌన్ : కోర్టుల్లో కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్‌కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి పవన్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిచయ వేదికను నిర్వహించారు. ముందుగా నూతన న్యాయమూర్తి న్యాయవాదులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల ఇబ్బందులు తమకు తెసున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి, కోశాధికారి సాయికుమార్ యాదవ్‌లతో పాటు జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టౌన్ : పట్టణంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో గురువారం టీయూడబ్ల్యూజే సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఫహిమొద్దీన్, అధ్యక్షుడిగా జయశంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, ఎం.వెంకట్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, గాలయ్య, లక్ష్మీకాంత్ నియమి తులుగా కాగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీ రస్వామి, ఉప ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, కార్యదర్శులుగా విజయ్, రాము, రామసాయిలు, డి.భాస్కర్, వేణు, గురుపాదం, మల్లేష్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా అంజయ్య, ఎం.నాగిరెడ్డి, కల్చరల్ కార్యదర్శిగా నర్సింహారావుతో పాటు పలువురు ఎన్నికయ్యారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- ఏఎస్పీ మౌనిక

కొండమల్లేపల్లి : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని దేవరకొండ ఏఎస్పీ మౌనిక హెచ్చరించారు. గురువారం రాత్రి కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహన ధ్రువ పత్రాలు లేకున్నా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. వాహనదారులు ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్ లేని 20 మందికి చెందిన వాహనాలను సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో గుడిపల్లి ఎస్ఐ నరసింహులు, కానిస్టేబుల్ రాము, నాగరాజు, మజీద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.